# సాయం సర్వేలవరకేనా?

రాపూరు నియోజకవర్గంలో కరవు కోరల్లో చిక్కుకొని ఇబ్బంది పడుతున్న రైతులకు సహాయం అందించేందుకు సర్వేలు పూర్తయ్యి మూడువారాలు దాటినా ఇంత వరకు సహాయం మాత్రం అందలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, ఎమ్మార్వోల పర్యవేక్షణలో సర్వేలు పూర్తయ్యాయి. పొదలకూరు మండలంలో ఇన్‌వెల్ బోర్లు

## జిల్లావార్తలు

వేయించుకొనేందుకు మూడువేల మంది రైతులు దరఖాస్తు చేయగా, రెండు వందల మందికే బోర్లు మంజూరు చేస్తామని అధికారులు చెబుతున్నారు. 26 మంచినీటి బోర్లు మంజూరైనా అధికారుల అసమర్థత వల్ల పది మాత్రమే వేయగలిగారు. వెంటనే కరవు సహాయక చర్యలు చేపట్టకపోతే రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవడం ఖాయం.

### మున్సబ్ దర్పం చూపిస్తున్న వీఏఓ

ఇందుకూరుపేట మండలం కొరుటూరు గ్రామపాలనాధికారి శ్రీనివాసులురెడ్డి పాత మున్సబ్ దర్పం చూపిస్తూ ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నాడు. వీఏఓ వద్దకు ఏదైనా సంతకాల కోసం ఆఫీసుకు వెళ్తే పెట్టకుండా ప్రజలను విదిలించి వేస్తున్నాడట. ఇబ్బందుల పాలు చేస్తున్న వీఏఓతో ఇటీవల జాలర్లు గొడవపడ్డారు. వీఏఓ పాత మున్సబ్ పద్ధతులు మానుకొని పని చేయకుంటే ఇబ్బందులు పడటం ఖాయం.

### వగదెగని చిన్నచెరుకూరు లే అవుట్

తోటపల్లిగూడూరు మండలంలో చిన్నచెరుకూరు ఆదర్శగ్రామం. గ్రామ పంచాయతీకి ఈనాటి వరకు పోటీ లేకుండా ఏకగ్రీవాలవుతున్నాయి. ఈ గ్రామంలో ఎకరా పదునెనిమిది సెంట్లు పంచాయతీ లే అవుట్‌లో చేర్చి వసతులు కల్పించాలని ప్రభుత్వం 1993లో ఉత్తర్వులు జారీ చేసింది. దీన్ని అమలు చేయమని ఇందుకూరుపేట ఇఓ నాగరాజారావును నియమించారు. నాగరాజారావు విషయాన్ని నానేస్తు పైరవీలతో కాలం గడుపుతున్నారు. దీని

తరువ 8వ పేజీలో



తమ సమస్యల పరిష్కారానికి రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రెవిన్యూ ఉద్యోగులు మస్తానయ్య, సుశీలాదేవి, సత్యవతి, రేవతి, ఉమామహేశ్వరరావు, రాంబాబు, రవిప్రసాద్‌లతో రెవిన్యూ ఉద్యోగుల సంఘం నేతలు సుధాకర ప్రసాద్.

# రెండేళ్లలో అందరికీ మంచినీరు

జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను వచ్చే రెండేళ్లలో పరిష్కరిస్తానని జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్ చెప్పారు. 19తేది రాత్రి ఆత్మకూరులో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బి.సుందరరామిరెడ్డి ఇంట్లో విలేఖరులతో మాట్లాడారు. జిల్లాలోని 46 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొని వున్నప్పటికీ 35 మండలాల్లో పరిస్థితి మరీ దారుణంగా వుంది. ప్రభుత్వం కరవు పనుల కోసం విడుదల చేసిన నిధులు ఏ మాత్రం చాలవన్నారు. మంచినీటి సమస్య పరిష్కారానికి జిల్లా పరిషత్ కంకణం కట్టుకొందన్నారు. ప్రజల నుంచి 1475 బోర్లు కావాలని అభ్యర్థనలొచ్చాయి. వీటి ఏర్పాటుకు 3కోట్ల 70లక్షల రూపాయల కావాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు అంచనాలు తయారు చేయగా నిధుల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. జిల్లా పరిషత్‌లో ప్రస్తుతం 82లక్షల రూపాయల నిధులున్నాయని వీటిలో 60లక్షల రూపాయలు మంచినీటి బోర్లు వేసేందుకు విడుదల చేశామన్నారు. అత్యవసరంగా వేయాల్సిన తాగునీటి బోర్లకు కోటి 14లక్షల 40వేల రూపాయలు అవసరమవుతుందన్నారు. జిల్లాలో మొదటి విడతగా 200 బోర్లు వేసేందుకు ఈ నెల 17తేది ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు వర్క్ ఆర్డర్లు ఇచ్చారన్నారు. కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడు జిల్లాకు పైలెట్ ప్రాజెక్ట్ క్రింద మంజూరు చేయించిన 40కోట్లలో, 11కోట్ల 27లక్షల రూపాయలు మొదటి విడతగా విడుదలయ్యాయన్నారు. ఈ ప్రాజెక్టులో చేపట్టే పనులను గ్రామంలో 5మంది సభ్యులతో ఏర్పడే కమిటీ పర్యవేక్షిస్తుందన్నారు. ప్రతి పనికి అయ్యే అంచనా మొత్తంలో 10శాతం నిధులు ప్రజలు విరాళాల రూపంలో సమకూర్చాలన్నారు. పైలెట్ ప్రాజెక్టులో

### 'చెంచల' హామీ

భాగంగా చేసే పనులకు ప్రజలు ఆరు నెలల్లో ప్రతిపాదనలు పంపాలని కోరారు. జిల్లాలో ప్రత్యేక పారిశుద్ధ్య ప్రాజెక్టుకు20కోట్లు మంజూరయ్యాయని, ఈ నిధులతో లక్ష మరుగుదొడ్లను రెండేళ్లలోపు నిర్మిస్తామన్నారు. విలేఖరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుందరరామిరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు డాక్టర్ రవీంద్రరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యుడు డాక్టర్ ఆదిశేషయ్య తదితరులు. పాల్గొన్నారు.

# అటవీసంపద అక్రమ రవాణా

చేజర్ల మండలంలో అటవీశాఖ పెంచుతున్న సామాజిక వనాల నుండి యూకలిప్టస్ చెట్లను రాత్రివేళల్లో కొందరు వ్యక్తులు అక్రమంగా నరికి, రవాణా చేస్తున్నారు. పొదుపు చర్యల్లో భాగంగా అటవీ సిబ్బందిని తగ్గించడంతో చిత్తలూరు, నెర్నూర్ అడవుల నుంచి కలపను కూడా తరలిస్తున్నారు. చిత్తలూరులోని రిజర్వు ఫారెస్ట్‌లో వాచ్‌మెన్లు లేకపోవడం వల్ల అక్కడ

### పట్టించుకొనే వారేరి?

వేసిన యూకలిప్టస్, టేకు, రోజ్‌వుడ్, సీతాఫలం, ఉసిరి, ఎర్రచందనం మొక్కలను. పశువులు నమిలి మింగేస్తున్నాయి. అధికారులు యూకలిప్టస్ అక్రమ రవాణా అరికట్టడంతోపాటు, సామాజిక వనాల సంరక్షణకు వాచర్లను తక్షణం నియమించాల్సి వుంది.

### గండవరంలో కాంగ్రెస్ పార్టీ వారిని కొట్టారు!

నార్త్‌రాజుపాళెం గ్రామానికి సమీపంలోని గండవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అనుయాయులైన దళితులను అధికార తెలుగుదేశం పార్టీ వారు పథకం ప్రకారం దాడిచేసి గాయపరిచారు. ఈ ఘటనలో గాయపడిన ఎనిమిది మంది నెల్లూరు ప్రభుత్వాస్పత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గండవరం పంచాయతీ ఎస్‌సి మహిళలకు రిజర్వు చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్‌సి మహిళ గెలవడంతో తెలుగుదేశం పార్టీ వారిలో ఆవేశం పెరిగిపోయింది. అదను కోసం ఎదురు చూస్తూ ఈ నెల 15తేది దారికాచి కాంగ్రెస్ పార్టీ వారిని గాయపర్చారు. నెల్లూరు పెద్దాస్పత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ అభిమానులు పరామర్శించే తీరిక పార్టీ నాయకులకు లేకపోయినా, కౌన్సిలర్ బాలసుధాకర్, యేసునాయుడు 20తేది ఇక్కడకు వెళ్లి ధైర్యం చెప్పి వచ్చారు.

### పనులు చేయకుండానే నిధులు డ్రా చేశారు!

తోటపల్లిగూడూరు మండలం కోడూరు మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ వీరబోయిన పెంచలయ్య పనులు చేయకుండానే నిధులు డ్రా చేశారు. కోడూరుకు ఇటీవల జెజెఎస్‌వై నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో మురికి కాల్వల నిర్మాణం, రోడ్డు

తరువ 8వ పేజీలో




జననం : 22.9.1901 మరణం : 18.2.1948

# సంస్మరణ

మా అభివృద్ధికి కారకులు

కీ.శే.దేగపూడి కోదండరామిరెడ్డిగారి B.E.,

Ex-Municipal Engineer

నూరవ జన్మదిన సందర్భంగా

వారిని సంస్మరిస్తూ

వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి

ఘటిస్తున్నాము.

... కుటుంబసభ్యులు

